# అడ్వకేట్ రాజశేఖర్ యాదవ్‌కు ఘన సత్కారం

## : చీఫ్ జడ్జి శశిధర్ రెడ్డి ప్రశంసలు



ఇది కద నిజం,హైదరాబాద్: సమాజానికి మరియు న్యాయ వ్యవస్థకు అడ్వకేట్ జే. రాజశేఖర్ యాదవ్ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి శశిధర్ రెడ్డి ఆయనను ఘనంగా సత్కరించారు. సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ఈ గౌరవప్రదమైన కార్యక్రమంలో, రాజశేఖర్ యాదవ్ వృత్తి పట్ల చూపిస్తున్న నిబద్ధతను మరియు నిరంతర కృషిని చీఫ్ జడ్జి ప్రత్యేకంగా కొనియాడారు. సాయి కృష్ణనగర్ కాలనీ నివాసి అయిన రాజశేఖర్ యాదవ్, అటు కక్షిదారులకు (లిటిగెంట్స్), ఇటు సహ న్యాయవాదులకు ఎల్లప్పుడూ సహకరిస్తూ న్యాయ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు మరియు పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలందరూ రాజశేఖర్ యాదవ్ సేవా దృక్పథాన్ని, బార్ అసోసియేషన్ కార్యకలాపాల్లో ఆయన పోషిస్తున్న చురుకైన పాత్రను ప్రశంసించారు. న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇలాంటి అంకితభావం గల న్యాయవాదులు యువతకు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ గౌరవం పట్ల రాజశేఖర్ యాదవ్ కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా సమాజ సమస్యల పరిష్కారానికి మరియు న్యాయ సేవలకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఐదు రోజులు పాటు జరగనున్న మధ్యవర్తిత్వ శిక్షణా తరగతులు. ...DSNLU లో

## సుప్రీం కోర్టు జడ్జి విక్రం నాద్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు. ..

## నయపుణ్యం గల వ్యక్తులు గా తయారుచైడం శిక్షణా తరగతుల లక్ష్యం. ...

ఇది కద నిజం, సబ్బవరం: భారత సరోన్నత న్యాయ స్థానం యొక్క మీడియేషన్ అండ్ కాన్సిలియేషన్ కమిటీ ఆద్వర్యం లో నిర్వహిస్తున్న మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమము దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం లో నేడు ఘనం గా ప్రారంభ మైనది.

భారత సరోన్నత న్యాయ స్థానం యొక్క మధ్యవర్తిత్వ కమిటీ గౌరవ సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి విక్రమ్ నాథ్ గారి అద్వర్యం లో పనిస్తుంది. ఐదు రోజుల పాటు ఈ మధ్యవర్తిత్వ శిక్షణా కార్యక్రమము జరుగు తుంది. మధ్యవర్తిత్వాన్ని ఒక సమర్ధవంతమైన, మానవతాపూర్వక వివాద పరిష్కార యంత్రాంగంగా ప్రోత్సహించడం, అలాగే ఈ శిక్షణ లో పాల్గొనేవారిని నైపుణ్యం గల మధ్యవర్తులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం.

ఈ ప్రారంభ కార్యక్రమము నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయ మూర్తి జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.

ఈ క్యాక్రమములో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ (డా.) సూర్య ప్రకాశ రావు మాట్లాడుతూ వివాద పరిష్కార వ్యవస్థ పరిణామం మరియు ప్రాముఖ్యతపై విపులీకరించారు. పంచాయతీల వంటి ప్రాచీన దేశీయ వ్యవస్థల నుండి నేటి ఆధునిక వ్యాజ్య వ్యవస్థ వరకు జరిగిన ప్రస్థానాన్ని ఆయన వివరిస్తూ, కఠినమైన విధివిధానాలు మరియు వ్యాజ్యం వేసే హక్కుకు సంబంధించిన పరిమితుల వంటి సాంప్రదాయ న్యాయస్థాన ఆధారిత విధానాలలోని లోపాలను ప్రముఖంగా ప్రస్తావించారు.

సమకాలీన ధోరణులను వివరిస్తూ, చట్టం అనేది భారతీయ న్యాయ తత్వశాస్త్రం మరియు సాంప్రదాయ వివాద పరిష్కార పద్ధతులతో సహా సాంస్కృతిక, తాత్విక మరియు సామాజిక అంశాలను తనలో ఇముడ్చుకుంటూ, నానాటికీ ప్రయోగాత్మకంగా మరియు బహుళవిషయకంగా మారుతోందని ఆయన పేర్కొన్నారు. ఏకాభిప్రాయం, సాంస్కృతిక సామరస్యం మరియు భాగస్వామ్య న్యాయంపై దృష్టి సారించడం ద్వారా మధ్యవర్తిత్వం ఈ పరిణామం చెందుతున్న ధోరణులను ప్రతిబింబిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

భారత సుప్రీంకోర్టు గుర్తించి, 1908 సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 కింద క్రోడీకరించిన ప్రత్యామ్నాయ వివాద పరిష్కార (ADR) యంత్రాంగాలలోని వాటిలో , ముఖ్యంగా మధ్యవర్తిత్వం యొక్క ప్రాముఖ్యత పెరుగుతోందని అంటూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాల మరింత మంది మధ్యవర్తులను తయారు చేయడం మరియు ఈ మధ్యవర్తిత్వం ద్వారా న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని అని అన్నారు.




ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి గారు మాట్లాడుతూ వివాదాలను సమర్థవంతంగా పరిష్కరించడంలో మధ్యవర్తిత్వం సాధించిన ఆచరణాత్మక విజయాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. కేసులను మధ్యవర్తిత్వానికి పంపడం అనేది ఎంతో సానుకూల ఫలితాలను ఇచ్చిందని, అలాగే స్నేహపూర్వక వివాద పరిష్కార సంస్కృతిని పెంపొందించడంలో భాగంగా అధ్యాపకులు, విద్యాసంస్థలను భారత సరోన్నత న్యాయ స్థానం మధ్యవర్తిత్వ కమిటీ భాగస్వామ్యం చేయడం ఎంతో ముఖ్య మైన పరిణగమని అని అంటూ, మధ్యవర్తిత్వం కేవలం ఒక ప్రత్యామ్నాయ యంత్రాంగం మాత్రమే కాదని, రాజ్యాంగబద్ధమైన న్యాయ ప్రాప్తికి అది ఒక ముఖ్య స్తంభమని ఆయన అభివర్ణించారు. అలాగే వాణిజ్య న్యాయస్థానాల చట్టం కింద వ్యాజ్యానికి ముందు మధ్యవర్తిత్వం యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ అఫ్కాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వర్సెస్ చెరియన్ వర్కీ కన్స్ట్రక్షన్ కో. (పి) లిమిటెడ్ మరియు పాటిల్ ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వర్సెస్ రాఖేజా ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి మైలురాయి కేసుల గురించి అయన ప్రస్తావన చేశారు. భారతదేశపు సాంప్రదాయ వివాద పరిష్కార పద్ధతులలో పాతుకుపోయిన "స్వదేశీ మధ్యవర్తిత్వం" అనే భావనను, సమాజంలో సాంస్కృతిక పరివర్తనను తీసుకురాగల దాని సామర్థ్యాన్ని కూడా ఈ కార్యక్రమంలో ప్రముఖంగా చర్చించాలని అయన సూచించారు. మధ్యవర్తిత్వ శిక్షణ లో పాల్గొంటున్న అధ్యాపకులు మరియు న్యాయవాదులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకుని మధ్యవర్తిత్వ మను విద్యార్థులకు సంభోదించే తగిన నిపుణతను పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం మధ్యవర్తిత్వంలోని సాంకేతిక మరియు సూక్ష్మ నైపుణ్యాలపై దృష్టి సారిస్తూ, తద్వారా పాల్గొనేవారిని శిక్షణ పొందిన మధ్యవర్తులుగా మారడానికి అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలు, నైతిక పునాదులు మరియు వృత్తిపరమైన సామర్థ్యాలను ఈ శిక్షణ లో నేర్పుతారు. ఈ శిక్షణ కార్యక్రమము లో మధ్యవత్తిత్వా శిక్షకులు గా చెన్నై కి చెందిన శ్రీమతి రత్న తార మరియు సుదర్శన సుందర్ వ్యవహరిస్తారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, మరియు న్యాయ నిపుణులు పాల్గొనడం, భారతదేశంలో మధ్యవర్తిత్వాన్ని ఒక ప్రధాన వివాద పరిష్కార యంత్రాంగంగా బలోపేతం చేసే దిశగా ఒక ముందడుగు అని చెప్పవచ్చు. ఈ కార్యక్రమములో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా విస్వచంద్ర నాథ్ మాదాసు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు...



కొత్తపేట (ఇది కద నిజం) ఏప్రిల్ :20 రాజకీయ దురంధరుడు, అంచెలంచెలుగా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన గొప్ప నాయకుడు నారా చంద్రబాబు నాయుడని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలన్నారు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

రాష్ట్ర అభివృద్ధి కోసమే నిరంతరం తపించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవిశ్రాంత కృషి, పట్టుదలను మనందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు..ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొత్తపేటలో ఉదయం అన్నా క్యాంటీన్లో పేదవారికి అల్పాహారం అందించారు. నారా భువనేశ్వరమ్మ కానుకగా మధ్యాహ్న భోజనం సైతం పేదలంతా స్వీకరించాలని కోరారు. ఆ ఏర్పాట్లను ప్రారంభించారు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

## - యం.ఈ.ఓ. శ్రీనివాసులు




నెల్లూరు జిల్లా రాపూరు (ఇది కద నిజం) :-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు, జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుధీర్ బాబు సూచనలతో రాపూరు మండలంలో "బడి పిలుస్తోంది" మరియు "మన బడి – జ్ఞాన బాట" కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం రాపూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలుర, బాలికలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, 'తల్లికి వందనం', 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం' వంటి పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత నైపుణ్యం కలిగిన, క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వ బడులే పునాది అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంఈ వో -2 జిలాని భాష, రాపూరు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు అనిల్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు - జిల్లా కలెక్టర్



నల్లగొండ (ఇది కద నిజం) : మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ లలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రైతులకు సూచించారు.. సోమవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లాలో సూర్యాపేట, కోదాడ, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం క్వి0టాకు .2400 రూపాయలు మద్దతు ధర కల్పిస్తుందని, మార్కెట్ లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్మి రైతులు మద్దతు ధర పొందాలనీ సూచించారు..

# రాపూరులో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు




నెల్లూరు జిల్లా రాపూరు(ఇది కద నిజం):-ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 76వ పుట్టినరోజు వేడుకలు రాపూరు మండల కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా రాపూరు మండల కార్యాలయం ఆవరణలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పండుగ వాతావరణంలో బారీగా బాణాసంచా పెల్చి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాపూరు టీడీపీ మండల అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు గారు ఒక మంచి నాయకుడని , ఒక గొప్ప విజనరీ అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటి విప్లవాన్ని తీసుకువచ్చిన ఘనత ఆయనదేనని, నేటి నవ్యాంధ్రకు అమరావతిని అదే స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కేవలం ప్రస్తుత తరానికే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా ఆయన ఒక మార్గదర్శి, ఒక దిక్సూచి వంటివారని అశోక్ రెడ్డి తెలిపారు. 76 ఏళ్ల వయసులో కూడా రోజుకు 18 గంటలు పనిచేస్తున్న ఆయన తీరు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. చివరగా, చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థించారు. అదేవిధంగా, అనారోగ్యంతో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా అశోక్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ ఉప అధ్యక్షులు ముక్తర్, నాయకులు నల్లవడ్ల వెంకట రమణ రెడ్డి,యం.యం.టి మధురెడ్డి,పచ్చిగళ్ల రత్నయ్య, చాన్ బాషా కొండాపురం కస్తూరి,గొర్ల వెంకటేశ్వర్లు యాదవ్,పల్లమాల మల్లీశ్వర్ యాదవ్,తూమయి చంద్రమోహన్ టిడిపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని బాలవిహార్‌లో ఘనంగా "యంగ్ ఎచీవర్స్ డే" వేడుకలు

## -- ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రత్యేక సత్కారం



కొత్తపేట(ఇది కద నిజం )ఏప్రిల్: 20 ప్రియదర్శిని బాలవిహార్ లో ఘనంగా "యంగ్ ఎచీవర్స్ డే" వేడుక జరిపారు. ప్రతి తరగతి లోనూ చదువులో మొదటి ఐదు స్థానాలలో నిలిచిన వారిని ప్రత్యేకంగా అభినందించడమే ఈ యంగ్ ఎచీవర్స్ డే కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. దీని వల్ల మిగిలిన పిల్లలందరిలోనూ తాము కూడా క్లాసులో టాప్ ఫైవ్ లో ఉండాలనే పట్టుదల పెరిగి మరింత శ్రద్ధగా చదువుతారనే ఉద్దేశం తో ఈకార్యక్రమాన్ని రూపొందించామని అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య అన్నారు. ప్రతి తరగతి లోనూ మొదటి ఐదు స్థానాలను క్రింది విధంగా నిర్ణయించారు. ఒక్కొక్కరికి ఒక్కొక్క ప్రత్యేకమైన రంగును ఎంచుకున్నారు. నిర్ణయించుకున్న స్లోగన్స్ తో కండువాలను తయారు చేసుకున్నారు. వాటితోనూ, ప్రత్యేకమైన ర్యాంక్ బ్యాడ్జిలతోను పిల్లలను ఆకర్షణీయంగా అలంకరించి సత్కరించారు. ఈ మొత్తం వేడుకను రెండు భాగాలుగా మొదటి భాగం నర్సరీ నుండి థర్డ్ క్లాసు వరకు, రెండవ భాగం ఫోర్త్ క్లాసు నుండి నైన్త్ క్లాసు వరకు నిర్వహించారు. స్వర్ణోత్సవ సంవత్సరమైన ఈ విద్యా సంవత్సరంలో ప్రతి కార్యక్రమాన్ని ఒక వేడుకగా నిర్వహించి పిల్లలలో చదువు పట్ల ఉత్సాహాన్ని కలుగచేసామని, రాబోయే కాలంలో కూడా పిల్లల విద్యాభివృద్ధికి కావలసిన అనేక నూతన కార్యక్రమాలను చేపడతామని కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్ర దేవ్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రద్ధతో నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి, క్రమశిక్షణతో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

నిర్ణయించిన ర్యాంకులు వరుసగా...

- ☐ Rank 1 -- Pride of the School
- ☐ Rank 2 -- Star of Excellence
- ☐ Rank 3 -- Shining Achiever
- ☐ Rank 4 -- Rising Performer
- ☐ Rank 5 -- Promising Talent

# ప్రత్యేక బృందాలతో లాడ్జి చెకింగ్ నిర్వహించిన నెల్లూరు పోలీసులు



నెల్లూరు జిల్లా నెల్లూరు(ఇది కద నిజం):-నెల్లూరు జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల,ఐ. పి.యస్. ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగంగా, అనుమానాస్పద వ్యక్తుల సంచారం నివారించడం మరియు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా లాడ్జీలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని జిల్లా యస్.పి. ఆదేశించారు.

జిల్లా యస్.పి. గారి ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి. (అడ్మిన్) గారి సూచనల మేరకు విస్తృతంగా లాడ్జి చెకింగ్ నిర్వహించిన నెల్లూరు పోలీసులు.

లాడ్జీలలో దిగిన వ్యక్తుల వివరాలు, ఐడీ ప్రూఫ్‌లు, రిజిస్టర్ నమోదు వివరాలు పరిశీలించి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టినట్లు పోలీసులు తెలిపారు. లాడ్జీల యజమానులు, నిర్వాహకులు తప్పనిసరిగా ప్రతి అతిథి యొక్క పూర్తి వివరాలు నమోదు చేసి, సరైన గుర్తింపు పత్రాలు తీసుకోవాలని, ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

